06ATP27_06ATP27.qxd 21-09-2024 PM 11:44 Page 1



## ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణాన్ని పెంచండి

**- జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

మండలంలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులకు సూచించారు. శనివారం ఆయన మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న రైతు నాగేంద్రమ్మ పొలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణాన్ని పెంచితే బాగుంటుందన్నారు. తద్వారా రసాయనిక ఎరువులు లేని వ్యవసాయ దిగుబడులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతరం సాగు విస్తీర్ణం పెంపు ఏవిధంగాచేయాలో రైతులకు వివరించారు. అదేవిదంగా ఆయన రైతు సేవాకేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంట వివరాలు, ఈ కేవైసిని త్వరితగతిన పూర్తీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, రైతు సేవా కేంద్రంసిబ్బంది, ప్రకృతి వ్యవసాయకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం పుట్టినరోజును పురష్కరించుకుని బత్తలపల్లిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల టిడిపి నాయకులు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల పుట్టిన రోజును పురష్కరించుకుని ఆదివారం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే స్థానిక ఆర్కే ఫంక్షన్ హాలులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీకృష్ణ చైతన్య భజన మండలికి వైకుంఠం రథం ఉచితంగా అందజేత

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

పట్టణంలోని సత్యసాయి గ్లాస్ ప్లైవుడ్ చిప్పల రెడ్డప్ప జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ బాక్స్ వైకుంఠ రథమును సిద్దయ్యగుట్టలోగల శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి ట్రస్ట్‌కు ఉచితంగా ఇవ్వడం జరిగిందని శ్రీ సత్యసాయి గ్లాస్ ప్లైవుడ్ నిర్వాహకులు చిన్నతెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి గ్లాస్ ప్లైవుడ్ కీర్తి శేషులు చిప్పల రెడ్డప్ప, జ్ఞాపకార్థం ఈ ఉచిత సేవను కల్పించడం జరుగుతోందన్నారు. కావున ఈ అవకాశాన్ని గ్రామీణ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9000854468, 8019882198లో సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడమే కూటమి లక్ష్యం..!

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న కౌన్సిలర్లు

అధికార యంత్రాం గం ప్రజల కోసం పని చేయాలని, గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ నాయకుల కోసం పని చేస్తుందని, కూటమి ప్రభుత్వంలో వివక్షకు తావు లేదని టిడిపి నాయకులు, మహిళ లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో పట్టణంలోని 15, 16, 17, 2, 13, 14వ వార్డులలో మారుతి నగర్, బేల్దార్ కాలనీ, మళ్లీ నాయకనపల్లి, సదాశివపురం, సాయినగర్, అక్కంపల్లిలలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గడపగడపకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్ వెంకటలక్ష్మమ్మ, మేఘన రమేష్, బలరామ్ మ ఉన్సిపల్ కమిషనర్ రంగస్వామి, ఏఈ మురళీలు మాట్లాడుతూ.. సంక్షోభంలో ప్రజలకు సంక్షేమం అందించి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు ప్రశంసలు అందుకున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించటమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కాపు రామాంజినేయులు, మహిళలు వరలక్ష్మమ్మ, రత్నమ్మ, శ్యామల నాగమణి, సచివాలయ ఉద్యోగులు, మల్లికార్జున, బూతే గౌడ్, గిరి, రవి, ముబీనా, సునీత, శ్రీదేవి, మెప్మా ఆర్పిలు, అఖిలమ్మ, శకుంతలమ్మ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి రాక

**అగళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోడిపలిల పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతోపాటు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదివారం హాజరవుతారు. అదే విధంగా కోడిపల్లి పంచాయితీలో మంచి నీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, సర్పంచు నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జడ్పిటిసి

**అగళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



స్టిక్కర్లను అంటిస్తున్న దృశ్యం

తెలుగుదేశంతో పాటు జనసేన బిజేపీలతో అధికారం లోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్నారు. 3వేలు వస్తున్న పింఛన్‌ను ఒకేసారి 4వేలు చేసి పేదలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అదే విధంగా నిరుద్యోగులకు డిఎస్సీ భర్తీకి నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు లాంటి పథకాలను వంద రోజుల్లో అమలు చేసి శాంతి భద్రతలను రక్షించారని, మంచి పాలన అందిస్తున్నారని, ఇది మంచి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, రవికుమార్, శివకుమార్, కరియన్న, జయప్ప, ఎంపిడిఓ రవి ప్రసాద్, ఈఓఆర్డి పద్మ, ఏఓ శ్రీనివాసరావు, కార్యదర్శి రంగనాథ్, కార్తిక్, ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అగళి మండలంలోని అన్ని పంచాయితీల్లో జరిపారు. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.

## సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి కల్తీ చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

**- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వై.విశ్వేశ్వరరెడ్డి

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామికు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది భక్తులు ఉన్నారని వారి మనోభావాలు దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి అంశంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి నిజంగా కల్తీ చేసిన వారిమీద చర్యలు చేపట్టాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉందని బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థానంలోవున్న చంద్రబాబునాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఖండించారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్న వాటిని తనిఖీ చేసి 18 ట్యాంకర్ల నెయ్యిను వెనక్కు పంపిన విషయాన్ని టీటీడీ ఉన్నతాధికారులే రికార్డు పూర్వకంగా తెలియజేశారన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏనాడు రాజీపడలేదన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిపై బురదచల్లి దుష్ప్రచారం చేయడానికి పవిత్రమైన దేవాలయాన్ని వాడుకోవడం దారుణమన్నారు. ఏదైనా రాజకీయంగా ఎదుర్కోవాలిగాని ఇలాంటి దిగజారుడు రాజకీయాలను చంద్రబాబు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కుట్రలు, కుతంత్రాల రాజకీయాలు కాకుండా ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను ఎలా అమలు చేయాలో వాటిపై దృష్టి సారించాలని వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు.

## జీతాలు లేక గవిమఠం ఉద్యోగుల అవస్థలు..!

**ఉరవకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మూడు నెలలు గడిచిపోతున్నా జీతాలు లేక ఉరవకొండ గవిమఠ సంస్థానంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్/మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మఠం సహాయ కమీషనర్‌గావున్న కె.చిట్టెమ్మ దీర్ఘకాలికంగా సెలవులు పెడుతుండటంతో జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషనాయుడుకు ఉన్నతాధికారులు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన దాదాపు 3 నెలలుగా ఇంచార్జ్‌గా కొనసాగుతున్నా ఒక్కసారి కూడా ఉరవకొండ గవిమఠానికి రాకపోగా సిబ్బంది జీతాలు సైతం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మఠంలో ప్రస్తుతం రెగ్యూలర్ పోస్టుల్లో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక అర్చకుడు, ఇద్దరు అటెండర్లు, ఏజెంటు ఉన్నారు. నైట్ వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్‌తోపాటు ఏడుగురు స్వీపర్లు, ఇద్దరు వంట మనుషులు, మరో ముగ్గురు కాంట్రాక్టు అర్చకులు, ఆమిద్యాల, విడపనకల్లు, హావళిగి శాఖ మఠాలకు చెందిన అర్చకులు కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారన్నారు. మఠం సిబ్బంది జీతాల బిల్లులు చేసి ప్రీ ఆడిట్ కూడా పూర్తి అయినా సహాయ కమీషనర్ మాత్రం జీతాలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇప్పటికే 3 నెలలుగా జీతాలు లేకపోగా అక్టోబర్ నెల వస్తే నాలుగు నెలలు అవుతుందని మా కుటుంబాలను ఎలా పోషించాలని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకొంటున్నారు.

## ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం

**మడకశిర సెప్టెంబర్ 21 ప్రభాతవార్త;**



కరపత్రాలను అందిస్తున్న తేదేపా నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాలమేరకు పట్టణంలోని 20వ వార్డులో మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి ఆధ్వర్యంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కార్యక్రమంలో తేదేపా నాయకులు పాల్గొని వంద రోజుల్లో తేదేపా ప్రభుత్వం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా ప్రచారంచేశారు. ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను అందించి వారి అమోదంతో గోడలకు స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో చిన్నమల్లప్ప, మల్లేష్, బూతురాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

**ఉరవకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళంలో వెలసిన లక్ష్మి నరసింహస్వామి ఆలయం లో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మంత్రికి వినతి

**సోమందేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలోని సర్వే నెంబర్ 700లలో మా గ్రామానికి చెందిన పేద ప్రజలు గుడిసెలు వేసుకుని సుమారు సంవత్సరం కాలంగా జీవిస్తున్నారు. ఈ స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక సిపిఐ మండల కార్యదర్శి బాల స్వామి ఆధ్వర్యంలో మంత్రి సవితమ్మకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంవత్సరాలుగా ఇల్లు లేక నిరుపేదలు బాడుగ ఇండ్లలో నివాసముంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల భూసాధనకమిటీ మండలఅధ్యక్షురాలు నూర్జహాన్ కమిటీసభ్యులు అంజనమ్మ, వెంకటలక్ష్మమ్మ, భారతి, మంజుల, అలివేలమ్మ, లక్ష్మీబాయి, చంద్రకళ, అయేష, రాధమ్మ, తిరుపాలమ్మ, చౌడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాసన వాటికకు స్థలం కేటాయించండి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం స్మశాన వాటికకై రెండు ఎకరాల స్థలం కేటాయించాలంటూ ముస్లిం మైనారిటీలు శనివారం పుట్టపర్తి తహహశీల్దార్ అనుపమ కు వినతిపత్రం సమర్పించారు. టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు తహశీల్దార్‌ను కలసి వినతిపత్రం అందించడం జరిగింది. పుట్టపర్తి పట్టణ సమీపంలో ముస్లిం మైనారిటీలకు స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాలని, ముస్లింలు మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించడానికి అనువైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనిఅధికారులు స్పందించి ముస్లిం మైనారిటీల స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు తహశీల్దార్‌గా నీలకంఠా రెడ్డి

**కొత్తచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**



తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నీలకంఠారెడ్డి

కొత్తచెరువు మండల తహశీల్దార్‌గా నీలకంఠా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో పని చేస్తూ బదిలీలో భాగంగా కొత్తచెరువుకు రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ నాగరాజు రాయదుర్గంకు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో నీలకంఠా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలకడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గురజాడఅప్పారావు జయంతి

**గుత్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అభ్యుదయవాది గురజాడఅప్పారావు 162వ జయంతి వేడుకలను స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘసంస్కర్తగా, రచయితగా ఆయన సమాజం మార్పుకు కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, కుల్లాయిబాబు. నాయకులు స్వర్ణాంభ, వెంకటేష్, నారాయణ రెడ్డి, కృష్ణవేణి, విజయలక్ష్మి, అహమ్మద్, శామ్యుల్, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 7 మంది సిబ్బంది బదిలీ

**గుత్తి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



సిబ్బందికి వీడ్కోలు చెబుతున్న దృశ్యం

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 7 మంది తాడిపత్రి, గుంతకల్లు తదితర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఆర్ఓ వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఇమాంహుసేన్ రాజగోపాల్, అకౌంటెంట్ పర్వీన్, బిల్‌కలెక్టర్లు చంద్రశేఖర్, సంజీవరాయుడు, రామాంజినేయులు, రాజేష్, సుధాకర్‌లను శనివారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరిస్తూ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారి సేవలను కమీషనర్ జబ్బార్‌మియా అభినందిస్తూ జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైకాపా సీనియర్ నాయకులు మృతి

**అమరాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఉదుగూరు గ్రామానికి చెందిన వార్డు మెంబర్ శివ తండ్రి వైసిపి సీనియర్ నాయకుడు మహాలింగప్ప (60) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అమరాపురం మండల పరిషత్ అధ్యక్షులు ఈరన్న, జిల్లా పరిషత్ సభ్యులు స్వారక్క నరసింహమూర్తిలు మహాలింగప్ప భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివరం మాజీ సర్పంచు ప్రసాద్, హాలుకూరు దివాకర్, ఆటో తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో బాలిక మృతి

**అమరాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



డెంగ్యూ లక్షణాలతో మృతి చెందిన చిన్నారి

మండలంలోని కె.శివరం గ్రామానికి చెందిన రంగస్వామి కుమార్తె అక్షయ (6) అనే బాలిక డెంగ్యూ లక్షణాలతో శనివారం బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కె.శివరం ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న అక్షయ గత మూడు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతుండగా హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని డెంగ్యూ లక్షణాలు వున్నట్లు తక్షణం మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక ఆసుపత్రికి తీసుకెళ్లాలని సలహా ఇవ్వడంతో బెంగుళూరుకు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైస్ఎంపిపి కృష్ణమూర్తి తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎంపిపి ఈరన్న, వైకాపా సీనియర్ నాయకులు పిఆర్ నరసింహమూర్తి, స్థానిక సర్పంచు చిత్తన్న, అంబరీష్‌బాబు, తదితరులు ఆ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**గుడిబండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా చిగతుర్పి గ్రామంలో పరిపాలన అధికారి నారాయణప్ప తెలుగుదేశం పార్టీ నాయకుడు బోజరాజు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో వంద రోజుల్లో ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అధికారులు, తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అజయ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగమణి, వార్డు మెంబర్ రాజ్‌కుమార్, మంజునాథ్, రాము, మూడ్లప్ప, భీమ, కిష్ణమూర్తి, నరసింహమూర్తి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం →

## వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం సుంకం తగ్గించాలి

**తాడిమర్రి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

వంట నూనెల విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం 20 శాతం సుంకం విధించడంతో మార్కెట్‌లో వంట నూనె ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు భగ్గుమంటున్నారు.ఒక కిలోకు 20 రూపాయలు, 15 రూపాయలు పెంచడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేక కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు గృహాల్లో ఏ పదార్థంచేయాలన్నా వంట నూనెలు అవసరం ఉండటంతో వాటిని గతి లేక కొనాల్సి వస్తోంది. గత 10 రోజుల క్రితం 90 రూపాయలు పలికిన కెజి నూనె ప్రస్తుతం 130 రూపాయలు అమ్ముతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఒక రోజు దిన కూలీ 500 తెస్తే 700 రూపాయలు ఖర్చు వస్తోందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో తెల్లగడ్డలు 300 రూపాయలు కెజి, ఎండు మిర్చి 300 రూపాయలు, బియ్యం 60 రూపాయలు అమ్ముతుండటంతో వాటిని కొనలేక సతమతవమతున్నారు. మొన్నటి వరకు 20 రూపాయలు పలికిన కిలో రూపాయలు నేడు 50 అమ్ముతుండటంతో గృహిణిలు అధిక ఖర్చులను భరించ లేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేలా చూడాలని లేకుంటే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

## బసినేపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



మృతి చెందిన కృష్ణయ్య

మండల పరిధిలోని బసినేపల్లి కాలనీ గ్రామం వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీ కొన్న సంఘటనలో కృష్ణయ్య (65) అనే వ్యక్తి ఆసుపత్రికి వెళ్త ఉండగా మార్గ మద్యంలో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. బసినేపల్లి గ్రామానికి చెందిన ఎర్రప్ప తన సొంత పని పైన దర్మవరం నుంచి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా బసినేపల్లి కాలనీ వద్ద పెనుకొండ వాండ్లపల్లి గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి ఎన్ఎస్ గేటు వైపు వెళ్తున్న ఎదురు ఎదురుగా ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో రఘునాథరెడ్డికి స్వల్ప గాయాలు కాగా కృష్ణయ్య తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయం తగలడంతో మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు, తీసుకెళ్తుండగా, మార్గ మధ్యంలో కృష్ణయ్య మృతిచెందాడు. మృతుడు కృష్ణయ్యకు భార్య లక్ష్మిదేవి, ఒక కుమారుడు కలరు, సికెపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెల 23లోపు రైతులందరూ పంట నమోదు ఈకెవైసి చేయించుకోండి

**ధర్మవరం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ముస్తఫా

ఖరీఫ్‌లో 2024 పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు ఈ కెవైసి చేయించుకోవాలని ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ప్రకటనలో తెలియజేశారు. శనివారం పోతుకుంట గ్రామంలో ఆయన పంట నమోదు కార్యక్రమం, ఈ కెవైసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం మ ండల వ్యాప్తంగా 6,125 మంది రైతులకు పంట నమోదు అర్హత కలరని వారందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని అలాంటి రైతుకలు ప్రభుత్వ రాయితీలకు అర్హులుగా పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి రైతు ఈనెల 23 గడువులో రైతు సేవా కేంద్రం సిబ్బంది వద్ద ఈకెవైసి చేయించుకుని ప్రభుత్వ రాయితీలకు అర్హులుగా పొందాలని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలియజేశారు.

## అర్ధాంతరంగా ఆగిపోయిన సచివాలయం

**గుడిబండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



అర్ధాంతరంగా ఆగిపోయిన సచివాలయ భవనం

గత వైకాపా ప్రభుత్వంలో పరిపాలన కోసం ఎంతో ఆర్భాటంగా మొదలు పెట్టిన సచివాలయ భవనాలు పూర్తి కాకపోవడంతో పాలనకు భవనము లేక సర్పంచులు, అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా గుడిబండ మండల పరిధిలోని గుణేమోరుబాగిలు గ్రామ సచివాలయం పూర్తి కాకపోవడంతో పాత భవనంలో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి వర్షానికి సచివాలయ భవనంలోకి నీరు చేరి విధులకు ఆటంకం కలుగుతోంది. ఈక్రమంలో స్థానిక సర్పంచు నారాయణప్ప మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం సచివాలయాలను సకాలంలో పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందని, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చొరవ తీసుకుని సచివాలయ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## బాలురవసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

**విడపనకల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



మంత్రికి వినతపత్రం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని గడేకల్లు గ్రామంలో వున్న సాంఘిక సంక్షేమబాలుర వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కోరుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందచేశారు. వసతి గృహంలో వున్న ప్రమాణాలు పాటించకపోవడం, తగిన సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వసతి గృహంలో మరుగుదొడ్లు, బాత్‌రూములు పరిశుభ్రంగా లేకపోవడం, తాగునీటి సౌకర్యం సరిగా లేకపోవడం, వసతి గృహానికి ప్రహరీ ఎత్తు లేకపోవడం, విద్యార్థులకు సంఖ్యకు తగిన సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను శనివారం గడేకల్లు గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రికి వసతిగృహ సంక్షేమ అధికారి జి.జగన్నాథ్ వినతిపత్రం అందచేశారు. స్పందించిన మంత్రి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చేనేత కార్మికుల ప్రత్యేక సమావేశం




సమావేశంలో పాల్గొన్న చేనేత కార్మిక సంఘం నాయకులు

**యాడికి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని చిన్నవేపమానువీధి శివాలయం సమీపంలో శనివారం చేనేత కార్మికుల సమస్యలపై జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో చేనేత కార్మికులు ప్రత్యేక సమావేశమయ్యారు. నేత కార్మికులు అనుభవిస్తున్న వివిధ సమస్యలు వాటి పరిష్కారం మార్గం, ప్రభుత్వం నుండి మంజూరైన వివిధ పథకాలు, వాటి అమలు తీరు క్షేత్రస్థాయిలో ప్రతి నేత కార్మికునికి అందించాల్సిన బాధ్యత అందరి గురుతల బాధ్యతగా భావించాలన్నారు. సమస్యల పరిష్కారానికి సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు స్వచ్ఛంధంగా చేనేత కార్మికులు ఈ ధర్నాలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక మండల కన్వీనర్ కోదండరావు, హాజీపీరా, చారగుండ్ల నరసింహ, పి.రామాంజినేయులు, వెంకటేష్, కృష్ణప్రసాద్, వాసుదేవ్, చంద్రశేఖర్, రామకృష్ణ, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



సిఐని సత్కరిస్తున్న నాయకులు

తాడిపత్రి పట్టణ సిఐ సాయిప్రసాద్‌ను శనివారం నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇగుడూరు రాజు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి తాడిపత్రి ఇన్‌చార్జ్ ఎం.పెద్ది రాజు, ఏపి ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంధాల కంబగిరి, నాగరాజులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## 30వవార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు, కార్యకర్తలు

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వవార్డులోని భగత్‌సింగ్‌నగర్‌లో శనివారం కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కౌన్సిలర్ మల్లికార్జున వివరించారు. 3 వేల రూపాయల పెన్షన్‌ను 4 వేలకు పెంచి ప్రతి నెలా 1వతేదీన ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందిస్తునన ఘనత, పేదోళ్ల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్‌నగర్ సచివాలయం సిబ్బంది, తేదేపా కార్యకర్తలు పవన్, వినోద్, అరవింద్, మహేంద్ర, అజిత్‌కుమార్, రవికుమార్, స్థానిక రైల్వే ఉద్యోగి రమేష్, బొట్టు కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో మున్సిపాలిటీ నీళ్లు దుర్వాసన వస్తున్నాయని ఫిర్యాదు వచ్చిన వెంటనే కౌన్సిలర్ మల్లికార్జున స్పందించారు. దీంతో ఆయన వాటర్‌మెన్‌ను పిలుచుకుని వచ్చి మున్సిపాలిటీ నీటిని ప్రజల వద్దనే పరీక్షించి దుర్వాసన రాకుండా సమ్యలను పరిష్కరించారు.

నీటిని పరిశీలిస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున

## తిరుమల లడ్డుపైన దుష్ప్రచారం సరికాదు

**- డిప్యూటి మేయర్ దాసరి వాసంతి సాహిత్య**

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



డిప్యూటి మేయర్ దాసరి వాసంతి సాహిత్య

ప్రపంచ వ్యాప్తంగా వున్న హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించడం మంచిదికాదని దేవుడి ప్రసాదంలో కలిపే నెయ్యి నాణ్యతను పరిశీలించడానికి ప్రత్యేక వ్యవస్థ టిటిడిలో వుందని డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల తరువాత పాత నెయ్యి నాణ్యత ఎలా తెలిసింది, జ్యూడిషియల్ ఎంక్వైరీ ప్రభుత్వం ఎందుకు వేయడంలేదు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రజల హామీలు అమలు చేయలేక ఈ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. శనివారం ఆమె తిరుమల లడ్డు ప్రసాదంపై ఒక ప్రకటన విడుదల చేశారు. టిటిడికి సంబంధించిన విషయాన్ని ఈఓ కాకుండా తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో టిటిడి అనేక చోట్ల ఆలయాల నిర్మాణాలు, జీర్ణోద్ధరణ పనులకు సహకరించిన విషయాన్ని గుర్తు చేశారు. టిటిడిలో లడ్డు సామాగ్రి సరఫరాకు ఒక వ్యవస్థ, కొన్ని ప్రమాణాలు వున్నాయని ఏ పాలకమండలి అయినా అధికారులు అయినా వాటిని పాటించి లడ్డు తయారు చేయాలన్నారు.

వాటిని కొన్ని దశాబ్దాలుగా ఒకే పద్దతిన పాటిస్తున్నారని ఎవరూ దాన్ని మార్చలేదన్నారు. వాటికి సరైన ప్రాథమిక ఆధారాలు గానీ, విచారణ చేసిన నివేదిక కానీ పొందుపర్చకుండా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే టిటిడి ఇఓ మార్పు చేశారని అప్పటి నుండి కాకుండా ఇప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. శ్రీవారి లడ్డూపై ఇలాంటి దుష్ప్రచారం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డిపై నిందలు వేయడం ఆపాలని ఆమె హితవు పలికారు.

## స్వచ్ఛతహి సేవా ప్రతి ఒక్కరిలో భాగస్వామ్యం కావాలి

**- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట**



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

స్వచ్ఛతహి సేవా ప్రతి ఒక్కరి జీవనంలో భాగస్వామ్యం కావాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పురపాలక సంఘం ఆవరణం నుంచి స్వచ్ఛతహి సేవా ర్యాలీని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కమిషనర్ క ృష్ణబాబులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ.. పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ వాతావరణానికి కృషి చేయాలన్నారు. ర్యాలీ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి టవర్‌క్లాక్, కాలేజ్ సర్కిల్ కూడలి, అంబేద్కర్ కూడలని నుంచి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సాంబశివ, ఆర్‌ఐలు షఫి, ఇంజినీరింగ్ అధికారులు, మెప్మా విభాగం అధికారులు, పారిశుద్ధ్యం అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 24న కదిరిలో జాబ్ మేళా



జాబ్ మేళా కరపత్రాలను విడుదలచేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

ఈ నెల 24న కదిరి పట్టణంలోని ఎస్‌విఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిందని అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా పూర్తి స్థాయిలో అందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య వెంటాడుతోందని, ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ నెల 24న కదిరిలో ఎస్వీఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముత్తూట్ గ్రూప్, కెఐఎంఎల్, డెక్సాన్, యంగ్ ఇండియా, మెడ్‌ప్లస్, నవభారత్, ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీలలో అర్హతలు డిగ్రీ, బిటెక్, డిప్లమో ఇన్ ఎనీ డిగ్రీ, ఇంటర్, 10, ఐటిఐ బిఫార్మసీ, డిఫార్మసీ ఎనీ పీజీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వ పరంగా చేస్తున్నామని టిఎన్‌ఎస్‌ఎఫ్ తెలుగు యువత జనసేన, బిజెపి వారు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి జాబ్‌మేళాపై అవగాహన కల్పించి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యే విధంగా చేయాలని కందికుంట పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం జాబ్ మేళాకు చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి






అంతిమ యాత్రలో పాల్గొన్న నాయకులు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో**

రాయలసీమ ఉద్యమనేత కుందూ పోరాట సమితి అధ్యక్షుడు కామని వేణుగోపాల్ అంతిమ యాత్ర నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో నిర్వహించారు. రాయలసీమ ఉద్యమకారులు పూలమాలతోపాటు రాయలసీమ జెండాను కూడా ఆయన భౌతిక కాయంపై కప్పి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పి చైర్మన్‌ఎర్రబోతుల పాపిరెడ్డి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి,ఓ పిడిఆర్‌రామ్‌కుమార్, జలసాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరత రామిరెడ్డి, సోషియల్ మీడియా అధ్యక్షులు అశోక్ వర్దన్, కళాకారుడు రామాంజినేయులు, విద్యార్థి సంఘం నాయకులు సీమ కృష్ణా, గోపాల్ చౌదరి, రఫి నాయకులు పుట్లూరు భాస్కర్‌రెడ్డి, ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల రమణారెడ్డి, రాజునాయుడు,ఓబులేష్, రియాజ్, ప్రభాకర్‌రెడ్డి, వివేక్, సుధాకర్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, కరీమ్, రాజు, భంధుమిత్రులు ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు



మాట్లాడుతున్న ఎంపిడిఓ సాల్మన్‌రాజ్

**రాప్తాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని రాప్తాడు ఎంపిపి సల్మాన్‌రాజ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని ఆర్డిటి ఆఫీస్‌లో పౌష్టికాహార మసోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ, ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ.. మహిళలు యుక్తవయస్సు నుంచే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. దీని వల్ల గర్భిణీ సమయంలో ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తారని, దీంతో తల్లి బిడ్డకి మంచిదని అన్నారు. పౌష్టికాహారంపై ప్రతి సెంటర్‌లోను అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానికంగా ఉన్న గర్భిణీలు, మహిళలు, బాలింతలు హాజరయ్యారు. సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అంగన్ వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై గర్భిణీలకు వివరిస్తున్న దృశ్యం

## గ్రామైక్య సంఘం వార్షికోత్సవ మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ మేనేజర్ ప్రభావతి

**నల్లచెరువు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల పరిధిలోని శనివారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రభావతి, వెలుగు ఏపిఎం రవీంద్ర ఆధ్వర్యంలో సాయిరూప గ్రామసంఘం వార్షిక మహాసభలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం రవీంద్ర మాట్లాడుతూ వార్షిక మహాసభలలో భాగంగా ప్రతి గ్రామాలలో గ్రామైక్య సంఘాలకు వార్షిక మహాసభలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా 2023-24ఆర్థిక సంవత్సరం ఆదాయం వ్యయం ఆడిట్ నివేదికను విఓఏ ఆంజినేయులు ద్వారా చదివి వినిపించారు. 2024సంవత్సరంలో విఓఏ రూ.83,000నికరం ఆదాయం రావడం జరిగిందని, శ్రీనిధి ఇంటెన్సివ్ గ్రామైక్య సంఘం కి రూ.60వేలు రావడం జరిగిందని, ఆదాయంలో విఓకి రూ.40కుర్చీలు, ఒక టేబుల్ కూడా సొంత లాభంలో ఈ సంవత్సరం కొనుగోలు చేయడం జరిగిందని, విఓకి ఆదాయం దాదాపు రూ.5లక్షల60వేల రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆలయ అర్చకులు ఆంజినేయులు దాస్, సిసి వేణుగోపాల్, కే.వేణు, స్థానిక వార్డు ప్రజా ప్రతినిధులు కే.రమణమ్మ, ఎస్.రజియాబి, విఓ లీడర్స్ పి.గంగాదేవి, హుస్సేన్బీ, బాస్కరమ్మ, ప్రదీప్, రత్న మొదలకు సంఘం లీడర్స్ పాల్గొన్నారు.

## నూరు రోజులు పూర్తి చేసుకున్న టిడిపి ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న కావాడి ప్రవీణ్‌కుమార్

**తనకల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

తనకల్లు మండలంలో కొన్ని గ్రామాలలో ప్రజా ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తనకల్లు మండలంలోని దిగువ తొట్టిపల్లి పంచాయితీ, బాలసముద్రం గ్రామాలలో శనివారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరిగి టిడిపి ప్రభుత్వం నూరు రోజులు కావడంతో సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో తనకల్లు మండల తెలుగుయువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు వెంకటేష్, మాజీ సర్పంచ్ కృష్ణప్ప, తెలుగుయువత మహబూబ్‌బాషా, వెంకటరమణ, భీమన్న, శ్రీనివాసులు, నారెప్ప, వేమనారాయాణ, నరసప్ప, శివన్న మరియు సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రీప్రగతి విద్యానికేతన్ ఆర్థిక చేయూత



శ్రీప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు

**అమడగూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

విజయవాడ వరదబాధితుల సహాయార్థం అమడగూరు మండల కేంద్రంలోని శ్రీప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా వారు 7,500 రూపాయల మొత్తాన్ని సిఎం సహాయ నిధికి డిడి తీసి పంపినట్లు కరస్పాండెంట్ బి.విజయమ్మ, మంజునాథ్ తెలిపారు. వరద బాధితుల కోసం తమవంతు సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## విజృంభిస్తున్న డెంగ్యూజ్వరాలు



ఏ.కొత్తపల్లిలో ఇళ్లపైకి పాకుతున్న ముళ్లచెట్లు

**అమడగూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని ఆయా పంచాయతీల్లో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో పిల్లలు, పెద్దలు డెంగ్యూ జ్వరాలబారినపడుతున్నారు. గ్రామాల్లో పరిశుభ్రత కోసం అధికారులకు ఎన్ని విధాలుగా అడిగినా పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. తమ చిన్నారులకు డెంగ్యూ జ్వరాలు సోకుతుండడంతో వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వారం రోజుల క్రితం జిల్లా కలెక్టర్ అమడగూరు మండలాన్ని సందర్శించి గ్రామాల్లో పరిశుభ్రత లేని కారణంగా ఆయా శాఖల అధికారులపై మండిపడ్డారు. అయినా గ్రామాల్లో పరిశుభ్రత ఏమాత్రం పట్టించుకోలేదని ముఖ్యంగా ఏ.కొత్తపల్లి గ్రామంలో దాదాపు 80 శాతం చిన్నారులు, పెద్దలు జ్వరాలబారినపడ్డారు. జ్వరాలబారిన పడిన వారు బిల్లూరు. బాగేపల్లి, కదిరి, బత్తలపల్లి, అనంతపురం తదితర ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారు. అయినా వ్యాధులు నయం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి దోమలను నివారించి జ్వరాలు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆయా గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## శ్రీరంగనాథునికి ప్రత్యేక పూజలు

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదే విధంగా కోనలో వెలసిన



శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ సిబ్బంది కాశీం పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు చంద్రబాబు

**- పరిజ్ఞానం లేని వ్యక్తి జగన్ వల్లే రాష్ట్రం సర్వనాశనం**

**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూర

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలకుంట్లపల్లిలో పంచాయితీలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు హాజరయ్యారు. పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పరిపాలన అంటే ఎంటో ప్రజలకు ఎమి అవసరంమో వాటిని తీర్చేవాడే నాయకుడన్నారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఎమెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లెకు గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులు బాణాసంచా పేల్చి, పూల వర్షం కురిపిస్తూ, వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, న్యాయవాది రాజశేఖర్, జనసేన పత్తి చంద్రశేఖర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, డాక్టర్ జాకీర్ అహ్మద్, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, నారపరెడ్డి, రఘునాథరెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, సంగాల శ్రీనివాసులు, బూదిలి ఓబుళరెడ్డి, మల్లికార్జున, మీసేవ సుధాకర్, చౌట కిష్ట, జయరామిరెడ్డి, జిన్నే వెంటేష్ నాయుడు, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఇర్ఫాన్, జన్నే గెంగినాయుడు, హారుణ్; ఇర్ఫాన్, రఫీ, బాబా, ముసల్‌రెడ్డి, శ్రీరాములు నాయుడు, గౌస్‌ఫీర్, వెంకటేష్, జనార్ధన్‌రెడ్డి, సాంబమూర్తినాయుడు, నరేష్, జిబేర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాల వెల్లువ

**- విద్యార్థిని చందన స్పందనతో రూ 5 లక్షలు విరాళం అందించిన తెలుగు తమ్ముళ్లు**



ఎంఎల్‌ఎకు విరాళాలు అందజేస్తున్న దృశ్యం

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న స్ఫూరితో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పిలుపుతో మండలంలోని తులుగు తమ్ముళ్లు తమ ఉదారతను చాటుకున్నారు. శనివారం జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే సింధూర, ఎంపీ బికే పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు విచ్చేశారు. ఈ సమావేశంలో వరదభాదితులను ఆదుకోవాలని పిలుపునివ్వడంతో 4వ తరగతి చదువుతున్న చందన రూ 2వేలు అందించి తన దాతృత్వాన్ని చాటుకోవడంతో విరాళాలు వెల్లువలా వచ్చాయి.ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు విరాళాలు అందించిన నాయకులను అభినందించారు.

## జోరుగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**నల్లచెరువు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నందు భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించండం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిటి ఆంజినేయులు, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హసనాపురం చంటి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీ, అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయ జనతాపార్టీ అన్నారు. ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కేసి.వెంకటనారాయణ, జిల్లా కార్యవర్గసభ్యులు వేమనారాయణ, మండల నాయకులు కే.శంకరాచారి, తలారి వేమయ్య, రెడ్డప్ప, భయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ జరిపించాలి



మట్టి తరలింపును అడ్డుకుంటున్న సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇనగళూరు గ్రామ పంచాయితీలోని 267 సర్వే నెంబర్ గుట్ట పొరంబోకులో ఎన్‌ఎస్‌పిఆర్ సంస్థ అక్రమంగా మట్టి తరలిస్తోందని వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 267 గుట్టను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 267 సర్వే నంబర్‌లో దాదాపు 60 ఎకరాలు గుట్ట పొరంబోకు ఉందన్నారు. అయితే పర్యావరణానికి కీడు తలపెడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా సదరు సమస్థ రోడ్డు విస్తరణలో భాగంగా మట్టిని తరలిస్తోందన్నారు. దీంతో వృక్షసంపద, పశుగ్రాసంతో పాటు ప్రాచీన కాలం నాటి వరదరాజుల స్వామి వారి గుడి అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కనుక సంబంధిత శాఖలు స్పందించి మట్టి అక్రమ రవాణాను అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేశారు. మట్టి తరలింపును తక్షణం ఆపకపోతే ఆందోళనా ఉధృతం చేస్తామన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు పూల శ్రీనివాసులు, రత్నాబాయ్, గంగులప్ప, సుధాకర్, రవి, రామచంద్ర, రమణ, వెంకటరమణ పాల్గొన్నారు.

